
Title Code:APTEL 2023/16425

A1TV NEWS

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 80 శనివారం సెప్టెంబర్ 23- 2023 పేజీలు 4. వేల :4 /



## వైసిపి మాస్టర్ ప్లాన్ వర్క్ అవుట్ అయ్యేనా?


ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 22: టిడిపి ఇరికనే పెట్టేందుకు వైసిపి మాస్టర్ ప్లాన్ వేసింది ఏపీ అసెంబ్లీ సమావేశాల వేదికగా చంద్రబాబు అరెస్ట్ అవినీతిపై చర్చించేందుకు వైసిపి ఎమ్మెల్యేలు శాసనసభలో సిద్ధమయ్యారు. ఇవాళ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్కాం గురించి చర్చ జరగనుండగా 26న ఫైబర్ నెట్ స్కాం గురించి, 27న అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్మెంట్ స్కాం గురించి సభలో చర్చించేందుకు సిద్ధమవుతోంది వైసీపీ. దీంతో అసెంబ్లీ సమావేశాల వేదికగా వైసీపీని ఇబ్బంది పెట్టాలనుకున్న టీడీపీ సెల్ఫ్ గోల్‌లో పడింది. వైసీపీ నుండి ఇలాంటి నిర్ణయాన్ని ఎక్స్‌పెక్ట్ చేయని టీడీపీ నేతలు చర్చలో పాల్గొంటారా లేదా అన్నది సందిగ్దమే.

చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై హై కోర్టు తీర్పు రిజర్వ్ లో ఉంది. అమరావతి ఇన్నర్ రింగు రోడ్డు అలైన్మెంట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టులో చంద్రబాబు తరపు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణను ఈ నెల 26కు హైకోర్టు వాయిదా వేసింది. చంద్రబాబును కస్టడీకి అనుమతించాలని ఇప్పటికే రెండు కేసుల్లో సీఐడీ వారెంట్ దాఖలు చేయగా ఇవాళ చంద్రబాబు కస్టడీపై తేల్చనుంది న్యాయస్థానం.

బాబు అరెస్ట్ తరువాత సింపతీ పెద్దగా వర్కవుట్ కాలేదని వైసీపీ అంచనా వేస్తోంది. ఈలోగా టీడీపీని మరింత ఇరుకున పెట్టేందుకు చంద్రబాబు చేసిన అవినీతిని కళ్లకు కట్టినట్లు ప్రజలకు వివరించాలని వైసీపీ నేతలు భావిస్తున్నారు. ప్రధానంగా వైసీపీ వాయిస్‌ని బలంగా వినిపించే అంబటి రాంబాబు, రోజా, కొడాలి నాని వంటి నేతలను బరిలోకి దించి కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. అలాగే సీఎం జగన్ కూడా చంద్రబాబు చేసిన అవినీతిపై మాట్లాడే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఓ వైపు చంద్రబాబు చేసిన అవినీతిని వివరిస్తూనే వైసీపీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరువచేసేందుకు అసెంబ్లీనే కరెక్ట్ వేదికని భావిస్తున్నారట. మరి వైసీపీ వేసిన ఈ మాస్టర్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా లేదా వేచిచూడాలి

## ఈ వయసులో నాకు పెద్ద పనిష్మెంట్ ఇచ్చారు

**:- జడ్జితో చంద్రబాబు వ్యాఖ్యలు**



టీడీపీ అధినేత చంద్రబాబు హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ నేడు కొట్టివేతకు గురైంది. రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబు విచారణలో వర్చువల్ గా పాల్గొన్నారు.


తనది 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితం అని చంద్రబాబు హైకోర్టు న్యాయమూర్తికి తెలిపారు. తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని, తాను తప్పు చేసి ఉంటే విచారణ జరిపి అరెస్ట్ చేయాల్సిందని పేర్కొన్నారు. తాను చేసిన అభివృద్ధి తెలుగు రాష్ట్రాల్లో స్పష్టంగా కనిపిస్తోందని, అలాంటి తనను అన్యాయంగా అరెస్ట్ చేశారని చంద్రబాబు వాపోయారు. "ఇది నా బాధ, నా ఆవేదన, నా ఆక్రందన... ఈ వయసులో నాకు పెద్ద పనిష్మెంట్ ఇచ్చారు. నాపై ఉన్నవి కేవలం ఆరోపణలే. అవి నిర్ధారణ కాలేదు. చట్టం ముందు అందరూ సమానమే... నేను చట్టాన్ని గౌరవించే వ్యక్తిని. న్యాయం గెలవాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు ఆక్రోశించారు.

## టిడిపిని వెంటాడుతున్న సెప్టెంబర్ నెల సంక్షోభం.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 22: ఆ నెల పేరు చెబితేనే తెలుగుదేశం పార్టీకి పెద్ద గ్రహ పాటు నెల గా చెబుతుంటారు తెలుగుదేశానికి ఇబ్బంది తెచ్చి పెట్టిన సంఘటనలన్నీ కూడా ఈ నెలలోనేజరుగుతుంటాయి. తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో సెప్టెంబర్ నెల కూడా సంక్షోభంగా మారిందనే టాక్ మొదలైంది. తెలుగు తమ్ముళ్లలోనూ ఇప్పుడు అదే టెన్షన్ పట్టుకుందనే ప్రచారాలు జరుగుతున్నాయి.గతంలో ఆగస్టు వచ్చిందంటే టీడీపీలో.. తెలుగు తమ్ముళ్లలో ఏం జరుగుతుందో తెలియని టెన్షన్. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ ఉన్న టైమ్‌లోనే కీలకమైన మూడు ఆగస్టు సంక్షోభాలను ఆ పార్టీ ఫేస్ చేసింది. ఇందులో రెండింటినీ ఎన్టీఆర్ సమర్థవంతంగా ఎదుర్కొన్నారనే టాక్ ఆ పార్టీ వర్గాల్లో ఇప్పటికీ ఉంది. ఆగస్టు నెల అంటేనే తెలుగు దేశం పార్టీకి సమస్యల కార్నర్‌గా ఉంటుందనే పేరుంది. నాదెండ్ల భాస్కర్‌రావు ఎపిసోడ్ మొదలు.. ఆ పార్టీ ఆగస్టు నెలలోనే గడ్డు పరిస్థితులను ఎదుర్కొందని చెబుతారు. రేణుకా చౌదరి ఆగస్టులో గొడవకు దిగడం, చంద్రబాబు పార్టీని చేజిక్కించుకోవడం కూడా ఆగస్టులోనే జరిగినట్లు చెప్తారు. దీంతో ఆగస్టు సంక్షోభం అనే ముద్ర ఆ పార్టీపై పడింది. ఇక సెప్టెంబర్ నెలలోనూ తెలుగుదేశం పార్టీ ఎన్నడూ లేనంతగా సంక్షోభంలో ఉందా..? ఆగస్టు కష్టాలన్నీ సెప్టెంబర్‌కు షిఫ్ట్ అయ్యాయా..? అనే చర్చ పొలిటికల్ వర్గాల్లో జరుగుతోంది. నాయకత్వం విషయంలో టీడీపీ ఇబ్బందులు పడుతోందా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్ట్‌తో ఆ పార్టీని సంక్షోభం చుట్టుముట్టిందా అనే వాదనలు వినిపిస్తున్నాయి. అధినేత అరెస్టుతో తెలుగు తమ్ముళ్లలో టెన్షన్ నెలకొంది. జైలు నుంచి విముక్తి ఎప్పుడు లభిస్తుందో తెలియక ఆందోళనలో ఉన్నారు. దీంతో పార్టీని లీడ్ చేసేదెవరు అన్నది క్వశ్చన్‌గా మారిపోయింది.

మరోవైపు చంద్రబాబు జైలు ఎపిసోడ్ కొనసాగుతుండగానే ఆయన కుమారుడు నారా లోకేష్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నారా లోకేష్‌ను అరెస్ట్ చేస్తారనే చర్చ ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ టూర్‌లో ఉన్న లోకేష్.. ఏపీకి వచ్చిన మరుక్షణమే సీఐడీ అధికారులు అరెస్ట్ చేస్తారనే టాక్ వినిపిస్తోంది. దీంతో టీడీపీ కార్యకర్తల్లో మరింత టెన్షన్ కనిపిస్తోంది



## స్కిల్ డెవలప్మెంట్ కేసులో సిబిఐ కస్టడీ కి చంద్రబాబు.

4

## భారాసకు మైనంపల్లి హన్మంతరావు రాజీనామా

హైదరాబాద్: మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు భారాసకు రాజీనా చేస్తున్నట్టు ప్రకటించారు. ఏ పార్టీలో చేరేది త్వరలో ప్రకటిస్తానని వెల్లడించారు.మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం అభ్యర్థిగా హన్మంతరావును ఇప్పటికే భారాస ప్రకటించింది. మల్కాజిగిరి సీటు తనకు కేటాయించడంతోపాటు మెదక్ నుంచి తన కుమారుడికి టికెట్ ఇవ్వాలని, లేకుంటే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తామని హన్మంతరావు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతోపాటు పార్టీలో, ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మంత్రి హరీశ్‌రావుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు.సీఎం కేసీఆర్ అభ్యర్థుల జాబితా ప్రకటించడానికి కొద్ది సమయానికి ముందు ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. తీరా అభ్యర్థుల జాబితాలో మల్కాజిగిరి అభ్యర్థిగా ఆయన పేరు ఉండటంతో ఇదే విషయాన్ని విలేకరులు సీఎం వద్ద ప్రస్తావించారు. 'టికెట్ కేటాయించాం. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలా? లేదా అనేది ఆయన ఇష్టం' అని సీఎం వ్యాఖ్యానించారు. అనంతరం మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తదితరులు మైనంపల్లి వ్యాఖ్యలను ఖండించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారాసను వీడుతున్నట్టు మైనంపల్లి ప్రకటించారు.

## ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్, డీఎంకేకు చెందిన ఎంపీ ఏ రాజా, మరో 14 మందికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. సనాతన ధర్మాన్ని తుడిచి పెట్టేయాలంటూ ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలకు గాను, ఆయనపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలంటూ ఓ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన సుప్రీంకోర్టు.. దీనిపై స్పందన తెలియజేయాలని కోరుతూ ఉదయనిధి స్టాలిన్ తో పాటు తమిళనాడు ప్రభుత్వం, ఆ రాష్ట్ర పోలీసు శాఖ, సీబీఐ, ఏ రాజా, తదితరులకు నోటీసులు జారీ చేసింది. ఉదయనిధి స్టాలిన్ ఈ నెల 2న సనాతన ధర్మంపై పరుష వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని డెంగీ, మలేరియాతో పోల్చారు. దీన్ని కేవలం వ్యతిరేకించడం కాకుండా, సమాజం నుంచి నిర్మూలించాలని వ్యాఖ్యానించారు. సనాతన నిర్మూలన సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఉదయనిధి ఈ విధంగా మాట్లాడారు. సామాజిక న్యాయం, సమానత్వానికి సనాతన ధర్మం వ్యతిరేకమన్నారు. "కొన్నింటిని వ్యతిరేకించకూడదు. నిర్మూలించాలంతే. మనం డెంగీ, దోమలు, మలేరియా, కరోనాను వ్యతిరేకించకూడదు. వాటిని తుడిచి



పెట్టేయాలి. అదే మాదిరిగా సనాతనాన్ని కూడా నిర్మూలించాలి" అని ఉదయనిధి పేర్కొనడం గమనార్హం. డీఎంకే ఎంపీ ఏ రాజా అయితే మరో అడుగు ముందుకు వేసి సనాతన ధర్మాన్ని ఎయిడ్స్ వ్యాధితో పోల్చారు

## బెయిల్ పై విడుదలైన వైఎస్ భాస్కర్ రెడ్డి



వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అరెస్ట్ అయిన వైఎస్ భాస్కర్ రెడ్డి ఎట్టకేలకు బెయిల్ పై విడుదలయ్యారు. వైద్య చికిత్స కోసం సీబీఐ కోర్టు ఆయనకు 12 రోజుల పాటు బెయిల్ ను మంజూరు చేసింది. అనారోగ్య కారణాలతో బెయిల్ మంజూరు చేయాలంటూ ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో ఉన్నట్టు చంచల్ గూడ జైలు సూపరింటెండెంట్ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న అనంతరం, సీబీఐ జడ్జి ఎస్కార్ట్ బెయిల్ మంజూరు చేశారు. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 3 వరకు బెయిల్ మంజూరు చేస్తూ గత బుధవారం ఆదేశాలు వెలువడ్డాయి. హైదరాబాద్ ను వీడి వెళ్లరాదని, హైదరాబాద్ లోనే చికిత్స పొందాలని బెయిల్ షరతుల్లో కోర్టు పేర్కొంది. తిరిగి అక్టోబర్ 3న చంచల్ గూడ జైలు సూపరింటెండెంట్ ముందు సరెండ్ అవ్వాలని వైఎస్ భాస్కర్ రెడ్డిని సీబీఐ కోర్టు ఆదేశించింది. బెయిల్ మంజూరు కావడంతో వైఎస్ భాస్కర్ రెడ్డి జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యారు. అనంతరం చికిత్స కోసం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లిపోయారు. ఎస్కార్ట్ బెయిల్ కింద 12 రోజుల పాటు ముగ్గురు పోలీసులు వైఎస్ భాస్కర్ రెడ్డి వెంటే ఉంటారు

# ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత నివ్వండి.

**-మండల స్థాయి స్పందనకు 167 దరఖాస్తులు. -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి బేతెంచేర్ల, సెప్టెంబర్ 22:
ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత నిచ్చి ఫిర్యాదు ధరలు సంతృప్తి చెందే స్థాయిలో త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మండల స్థాయి, సచివాలయ స్థాయి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం బేతెంచెర్ల మండల కేంద్రంలోని శేషారెడ్డి హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఇతర జిల్లాధికారులు ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో స్వీకరించిన వినతులను సీరియస్ గా తీసుకొని నిర్ణీత కాల పరిమితిలోగా ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని సంబంధిత మండల స్థాయి, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రూల్స్ ప్రకారం చేయదగిన పనులను వెంటనే చేయాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పనులను చేయడంలో ఉన్న ఇబ్బందులను అర్జీదారులకు సవివరంగా తెలియజేసి సంతృప్తి చెందే స్థాయిలో ఎండార్స్ చేసి ఇవ్వాలన్నారు. చాలావరకు సమస్యలు మండల సచివాలయ స్థాయిలోని పరిష్కారం అవుతాయని మనసుపెట్టి చేయాలని ఆయన సూచించారు. ప్రతిరోజు 3 నుండి 5 గంటల వరకు సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు సూచించిన మూడు రిజిస్టర్ లలో సమస్యలను నమోదు చేయాలన్నారు. జిల్లా కేంద్రం నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన విచారణ జరిపి నివేదికలు పంపాలని జెసి ఆదేశించారు. రెవెన్యూ సర్వీసులకు సంబంధించి అనేక సమస్యలు వస్తున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని... మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది కోఆర్డినేషన్ చేసుకుని నిర్దేశిత కాల పరిమితిలోగా పరిష్కరించాలన్నారు. మండల స్థాయి స్పందనకు 167 దరఖాస్తులు వచ్చాయని వీటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

**మండల స్థాయి స్పందనలో కొన్ని వినతులు**

1) బెతంచేర్ల మండలం గోరుమానుకొండ గ్రామ కాపురస్తురాలు మహేశ్వరి కుమారుడు పవన్ తేజ పుట్టుకతోనే మాట్లాడలేక పోతున్నాడని... మేము చాలా పేద వారమని... మా కుమారునికి గవర్నమెంట్ నుండి ఏదైనా సహాయం, హాస్పిటల్ లో చూపించి మా వికలాంగ పెన్షన్ వచ్చేలా చేయాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) బేతంచెర్ల మండలం హెచ్.కొట్టాల గ్రామ కాపురస్తురాలు నాగేశ్వరమ్మ తన కుమార్తె అనారోగ్య కారణంగా చనిపోయిందని.... ఇందుకు కారణం తన అల్లుడే కుమార్తెను మానసికంగా భాధలు పెట్టడం వల్ల చనిపోయిందని.... పెళ్లి సమయంలో అతనికి నాలుగు తులాల బంగారం ఇచ్చామని.... కానీ అతను మాకు బంగారం తిరిగి ఇస్తాను అని ఇంతవరకు ఇవ్వలేదని.. మాపై దయవుంచి ఆ బంగారాన్ని అతని నుండి ఇప్పించి మాకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో సుబ్బారెడ్డి ఇతర జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ ధర్నా ఉద్రిక్తం.

**- -కాంగ్రెస్ పార్టీ నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్ తో పాటు 40 మంది నాయకుల అరెస్ట్.**

**-అరెస్ట్ చేసిన పరామర్శించిన పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ.**

**-అన్యాయం జరిగిన రిజర్వేషన్ విద్యార్థులకు వెంటేనే న్యాయం చేకుర్చాలి.**






ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 22 :రాష్ట్ర పిసిసి అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం చలో విజయవాడ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ ధర్నా ఉద్రిక్తం జరిగింది. కాంగ్రెస్ నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది సీఎం వ్యతిరేఖంగా నినాదాలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవని పోలీసులు ఈడ్చుకుంటూ గుణదల పోలీస్ స్టేషన్ కు తరలించారు అనంతరం లక్ష్మీ నరసింహ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలపై నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు అక్రమ అరెస్టులు చేస్తున్నారు నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రెండో కౌన్సిలింగ్ ఎంబీబీఎస్ అడ్మిషన్ తక్షణమే రద్దుచేసి నష్టపోయిన రిజర్వేషన్ అభ్యర్థులకు న్యాయం చేయాలని.
54000 ర్యాంక్ వచ్చిన అభ్యర్థులకు రిజర్వేషన్ కేటగిరిలో, 60000 ర్యాంక్ వచ్చిన అభ్యర్థులకు ఓపెన్ కేటగిరిలో సీట్లు కేటాయించిన వైయస్సార్ యుహెచ్ఎస్
ఓపెన్ కాంపిటీషన్ లో ఎంబిబిఎస్ సీటు పొందుటకు అర్హత కలిగిన బీసీ . ఎస్సీ ఎస్టీ మైనార్టీ అభ్యర్థులకు ఓపెన్ కాంపిటీషన్ లో కేటాయించకుండా రిజర్వేషన్ కేటగిరిలో కేటాయించడం వలన రిజర్వేషన్ కేటగిరిలో సీట్లు పొందవలసిన అనేక మంది బీసీ . ఎస్సీ ఎస్టీ మైనార్టీ అభ్యర్థులు దాదాపు 80 ఎంబిబిఎస్ సీట్లు కోల్పోయారు.
సుప్రీం కోర్టు నిబంధనల మేరకు మొట్టమొదట ఓపెన్ కేటగిరి సీట్లను కేవలం ప్రతిభ ఆధారంగా భర్తీ చేయాలి.
అటువంటప్పుడు 54 వేల ర్యాంక్ పొందిన బీసీ అభ్యర్థికి రిజర్వేషన్ కేటగిరి లో సీటు కేటాయించి 62 వేల ర్యాంక్ పొందిన అభ్యర్థికి ఓపెన్ కేటగిరి లో ఏ విధంగా కేటాయిస్తారు?
2020 లో గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్టు సూచన మేరకు మన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హై లెవెల్ కమిటీ ఇచ్చిన నివేదికను అనుసరించి జీ ఓ నెంబర్ 151 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. వన్ టైమ్ ఆల్ ఆప్షన్స్ అనే నిబంధన దీని వలన అమలులోనికి వచ్చింది. ఒక సారి అభ్యర్థులు పెట్టిన ఆప్షన్స్ ను ఎవరూ మార్చుడానికి అధికారం లేదు. అయితే యూనివర్సిటీ అధికారులు చట్ట విరుద్ధంగా అభ్యర్థులు పెట్టుకొన్న కొన్ని ఆప్షన్స్ ను తొలగించి తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థికి ఓపెన్ కాంపిటీషన్ లో ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థికి రిజర్వేషన్ లో సీట్లు కేటాయించి బీసీ. ఎస్సీ. ఎస్టీ. మైనారిటీ విద్యార్థులకు ద్రోహం తలపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లపాటి మద్దిలేటి స్వామి, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి శంశు ల్ హక్ , జిల్లా యస్సి సెల్ అద్యక్షులు నాగాలింగం , జిల్లా మైనారిటీ అద్యక్షులు పఠాన్ హబిబ్ ఖాన్ , అల్లగడ్డ మండల అధ్యక్షుడు హుస్సేన్ బాషా , చాగలమర్రి మండల అధ్యక్షుడు పపాజి, డోన్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ యాదవ్ , ఆదం, సప్రవేన , మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి హాకీ, బేసిబాల్ ఎంపిక పోటీలు

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 22: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 19 సంవత్సరాల లోపు పూర్వ కర్నూలు జిల్లా హాకీ ,బేస్ బాల్ బాల బాలికల జట్ల ఎంపిక పోటీలు శుక్రవారం స్థానిక ఎస్పీజీ మైదానంలో నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పద్మావతి నిర్వహణలో ఏర్పాటుచేసిన ఈ ఎంపిక పోటీలకు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో జిల్లాకు ఎంపిక కావడం ద్వారా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనవచ్చని తర్వాత మంచి ప్రతిభ చూపిస్తే రాష్ట్ర జట్టుకు ఎంపిక అవకాశాలు ఉంటాయని కాబట్టి క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా జట్టుకు ఎంపిక కావాలని అన్నారు. క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం, శరీరక దారుఢ్యం, ఆత్మస్థైర్యం ఇనుమడింప చేస్తాయని అందుకే యువత క్రీడల్లో పాల్గొనడం చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పద్మావతి, కర్నూలు జిల్లా ఫెన్సింగ్ కోచ్ మహేశ్వర రావు, బేస్ బాల్ కోచ్ సుబ్బయ్య, రమణ ,హాకీ కోచ్ సుదర్శన్,ఎస్ పి జి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జెడ్. ఎస్. పి .దివాకర్, హాకి కోచ్ ఓబులేసు,అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలలో పాల్గొంటున్న జట్లకు భోజన వసతిని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల తరఫున చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి ఏర్పాటు చేశారు.





# విఘ్నేశ్వరునికి పూజలు చేసిన జిల్లా ఎస్పీ.

ఆంధ్రప్రదేశ్ నంద్యాల సెప్టెంబర్ 22:
నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించిన... జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయం నందు ఐదు రోజులుగా విఘ్నేశ్వరునికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నేడు నిమజ్జన కార్యక్రమం సందర్భంగా వేడుకగా చిన్న చెరువు కట్ట వద్ద గల వినాయక ఘాట్ నందు నిమజ్జన కార్యక్రమం పూర్తిచేసిన జిల్లా ఎస్పీ
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ,నంద్యాల టౌన్ డిఎస్పి మహేశ్వర్ రెడ్డి , ఎస్పీ సి సినాగరాజు, నంద్యాల టౌన్ సిఐ లు,రిజర్వు ఇన్స్పెక్టర్లు, మరియు పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రైతు నగర్ వినాయక లడ్డు ప్రసాదం.

**-వేలంలో 26000/-కు దక్కించుకున్న పాత్రికేయులు గవరరాజశేఖర.**

**-400 మందికి అన్నదానం.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 22:
నంద్యాల మండలం రైతు నగర్ లో వినాయకుడి లడ్డు ప్రసాదం వేలంలో ప్రైమ్ 9 /%=%9 న్యూస్ ఛానల్ పాత్రికేయులు రాజశేఖర ప్రసాదాన్ని దక్కించుకున్నారు. వినాయక చవితి సందర్భంగా సతీష్ ఉట్కూర్ వారు విగ్రహం అందించగా రైతునగరం వినాయక యూత్ అసోసియేషన్ వారి అద్వర్యం లో అయిదు రోజులపాటు ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు .గణేష్ నిమజ్జనం సందర్భంగా స్వామివారి ప్రసాదాన్ని వేలం వేశారు.లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోవడానికి భక్తులు పోటీపడ్డారు.చివరికి 26000/- వేలకు ఆయన దక్కించుకుని గ్రామ ప్రజల మధ్యలో ఊరేగింపు ప్రసాదాన్ని తీసుకొని ఇంటికి చేరుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు 400 మందికి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా లడ్డు ప్రసాదం కోసం ఎదురుచూసాననీ దేవుడు ఈ రోజు కరునించారని అన్నారు.రాష్టంలోని ప్రజలు అందరూ సుఖశాంతులతో గణనాథుడు ఆశీర్వాదాలు కల్గాలని పేర్కొన్నారు.

# సంజామల కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ అదృశ్యం.



ఆంధ్ర ప్రగతి సంజామల సెప్టెంబర్ 22:
సంజామల కెనరా బ్యాంకు నందు అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న రాఘవేంద్ర( రాఘవ) నిన్నటి దినము, ఉద్యోగరీత్యా బ్యాంకుకు వెళుతున్నట్లు చెప్పి ఇంటి నుంచి వెళ్లి, ఇక తిరిగి రాలేదని రుద్రవరం కి చెందిన తన తల్లి, తండ్రులు వీరయ్య తెలిపారు. పని ఒత్తిడి అధికంగా ఉందని ఉద్యోగం నేను చేయలేను అనేవాడని, తన భార్య తల్లిదండ్రులతో చెప్పినట్లు కుటుంబీకులు తెలిపారు. దీనిపై కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కాట శ్రీనన్న చేయూత



బొల్లారం)
పటాన్ చెరు టౌన్ లోని అంబేడ్కర్ కాలనీకి చెందిన గుండ్రవ్ అనే నిరుపేద కుటుంబానికీ చెందిన వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయాన్ని కే యస్ జి యువసేన నాయకులు పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కి తెలియజేయడం జరిగింది వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయము చేసిన మనసున్న మారాజు కాట శ్రీనివాస్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ ఉమేర్,మహేష్, షేక్ జాబేర్,అమాన్ ఖాన్, అస్లామ్ షేక్ తదితరులు పాల్గొన్నారు


# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.

## -10వ రోజు దీక్షల్లో పాల్గొన్న కమ్మ సామాజిక వర్గం నాయకులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 22: మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 10 వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 10 వ రోజు శుక్రవారం కమ్మ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
దీక్షను ప్రారంభించిన భూమా బ్రహ్మానంద రెడ్డి ఎన్ఎండి ఫారూఖ్ మాట్లాడుతూ రాష్ట్రం లో అందరికి తెలుసు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసారని,వైస్సార్ సీపీ నాయకులు గడప గడప ప్రోగ్రాం పెట్టుకొని తిరుగుతున్నారు ఎక్కడికి వెల్లన కూడా ప్రజలు వ్యతిరేకంగా, ఏంచేశారు అని ప్రతి వైసీపీ ఎమ్మెల్యే కి ప్రజలు నిలదీయడం,నిరసనలు తెలపడం జరుగుతుంది.దాన్ని తట్టుకోలేకనే వై యస్ జగన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని,మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మీద అక్రమ కేసులు పెట్టు ఇబ్బంది పెడుతున్నారు,ఇలా ఇబ్బంది పెట్టినంతమాత్రణ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు బయపడతారనుకోవడం మీ అవివేకం,మురకత్వం,మీరు ఎంత ఇబ్బందులు పెట్టిన ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త,అభిమాని రెట్టింపుగా పనిచేస్తారని ,2024 లో నారా చంద్రబాబు నాయుడుని సీఎం ని చేసుకుంటామని పిలుపునిచ్చారు,ఈరోజు దీక్షలో కూర్చున్న ప్రతి కమ్మ సామాజిక వర్గం నాయకులకి,ముఖ్యంగా మహిళలకు కృతజ్ఞత తెలియజేయడం జరిగింది.
10 వ రోజు ధీక్షలో కూర్చున్న కమ్మ సామాజిక వర్గం వారు కమ్మ సంఘం గౌరవ అధ్యక్షుడు వెంకట రమణ,గౌరవ అధ్యక్షుడు మల్లేశ్వర చౌదరి,అధ్యక్షుడు వాలుకురి కృష్ణ రావు,ప్రధాన కార్యదర్శి చిలుకూరు రవి బాబు,ట్రేసరర్ సాంబశివరావు,వేమసాని శ్రీనివాస చౌదరి,రైతు సంఘం ఉపాధ్యాక్షులు గుంటుపల్లి హరి బాబు, నంద వెంకటేస్వర్లు,గన్నే వెంకటేస్వర్లు,గోపాల కృష్ణ,శ్రీనివాస చౌదరి, గణేష్ కుమార్,విష్ణు చౌదరి, మనోహర్ చౌదరి, శ్రీహరి,భగవత్ రావు,ముప్పవరపు శ్రీను,పుచ్చకాయల యాలమంద



రావు,మరియు కమ్మ సామాజిక వర్గం నాయకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
సాయంత్రం దీక్ష లో కూర్చున్నవారికి నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి గారు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.






# మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంకటరామిరెడ్డికి ఘన స్వాగతం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 22: ఘణంగా వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత వెంకట్రామిరెడ్డి కి ఘణంగా మేళతాళాలతో స్వాగతం పలికిన మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రియ శిష్యుడు సురేష్. నంద్యాల లోని స్థానిక బొమ్మల సత్రంలోని కొలువైన గణనాథుని మండపం వద్ద 5వ రోజున వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘణంగా మేలతాలాలతో స్వాగతం పలికిన మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని ప్రియ శిష్యుడు సురేష.ఈకార్యక్రమంలో మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనకు సురేష్ తో చాలా కాలం నుండి అనుబంధం ఉంది గణేష్ ఉత్సవాలను సురేష్ చాలా భక్తి శ్రద్ధలతో ఘనంగా లంబోదరుని ఉత్సవాలు నిర్వహించారని తనకు ఎల్లప్పుడూ అన్నివిధాలుగా నావంతు సహాయం సహకారాలు అందిస్తానని తెలిపారు,సురేష్ మాట్లాడుతూ గతంలో ఒక సహాయం కోసం మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నను సహకారం అందించాలని కోరగా వెంటనే వారు స్పందించి వెంటనే నేను చెప్పానని చెప్పమని నాకు సహకారం అందించారని ఆ సహకారాన్ని నేను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను అని నేను బ్రతికినంత కాలం మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నను వదిలి పోనని తెలిపారు.

# జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసిన నవ జ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 22: జాతీయ మానవ హక్కుల కమిషన్ లో బొగ్గు లైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇళ్లను స్థిరనివాసం చేసి వారు నివసిస్తున్న వారి ఇంటిని వారికే రిజిస్టర్ చేసి జీవించే హక్కును ప్రసాదించవలసినదిగా ఫిర్యాదు చేసిన నవ జ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత శ్రీ పల్లె బాల మద్దిలేటి
బొగ్గు లైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇల్లులను కాపాడి
అవినీతి అధికారుల అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లో పిటిషన్ దాఖలు చేసిన నవజ్యోతి హ్యుమన్ రైట్స్ అదినేత పల్ల. బాలమద్దిలేటిఏ బాలు,
బొగ్గు లైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజలు పెట్రోల్ పోసుకొని ఫ్యాన్లకు ఉరేసుకునో రకరకాల బలవన్ మరణానికి పాల్పడవద్దని మీ ఇళ్లకు ఎప్పటికీ నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అండగా ఉంటుంది. ఈ విషయమై ఎంత దూరమైనా వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నాం. కావున దయచేసి ఎవరు కూడా బలవన్ మరణాలకు పాల్పడవద్దని తెలియజేస్తున్నాను. ఇందు విషయమై బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట నిరుపేద ప్రజల స్థిర నివాసమైన తమ ఇళ్లను ఖాళీ చేయించాలని చూస్తున్న ఏపీ రెవెన్యు ప్రిన్సిపల్ సెక్రెటరీ,
రైల్వే గుంటూర్ డివిజనల్ మేనేజర్,
నంద్యాల జిల్లా కలెక్టర్, నంద్యాల ఆర్ ఇ. ఆర్ అండ్ బి
నంద్యాల ఆర్డీవో
నంద్యాల మున్సిపల్ కమిషనర్,
నంద్యాల ఎమ్మార్వో
నంద్యాల 3 టౌన్ పిఎస్ ఎస్హెచ్ఓ పై
తగిన చర్యలు తీసుకోని మరియు వారి ఇల్లును వారికే రిజిస్టర్ చేయవలసినది గా ఆదేశాలు జారీ చేయగలరని ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా నంద్యాల టౌన్ లోని బొగ్గు లైన్ మరియు ఇస్లాం పేట నిరుపేదలకు అండగా నిలిచిన నవజ్యోతి హ్యుమన్ రైట్స్ అధినేత %ద% ఛైర్మెన్ పల్ల. బాల మద్దిలేటి ఏ బాలు ,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బోగ్గులైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇళ్లను ఖాళీ చేయించడానికి పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు రైల్వే అధికారులు మరియు కొందరు రాజకీయ నాయకులు తమపై పెట్టని కేసు లేదు చేయని అక్రమ అరెస్ట్ లేవు బెదిరింపులు లేవు అయినప్పటికీ ఎటువంటి కేసులకు భయపడకుండా ఎటువంటి అక్రమ అరెస్టులకు భయపడకుండా ఎటువంటి బెదిరింపులకు భయపడకుండా పేద ప్రజలకు ఇచ్చిన మాటను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టుకున్నా ఆశయాలను నిలబెట్టుకోవడానికి తమ ఊపిరి ఉన్నంతవరకు అర్నిశలు పోరాడుతామని అవసరమైతే ప్రాణ




త్యాగానికైనా వెనకాడబోమని ఈ విషయమై తాము ఈరోజు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లో పిటిషన్ దాఖలు చేయడమైనది ఆ ఫిట్షన్లో
బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట నిరుపేద ప్రజల స్థిర నివాసమైన తమ ఇళ్లను తమకే రిజిస్టర్ చేసి మరియు ఇళ్లను కుల్చలంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని
కోరడమైందని కావున బొగ్గులేని మరియు ఇస్లాంపేట పేద ప్రజలు ఎటువంటి బలం మరణాలకు పాల్పడవద్దని బరోసా ఇచ్చినా నవాజ్యోతి హ్యూమన్ రైట్స్ అదినేత పల్ల.బలమద్దిలేటి ఏ బాలు
ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రసిడెంట్ దాసరి. పరమేష్, మరియు హెడ్ ఆఫీస్ క్లర్క్ వేల్పుల సామన్న వున్నారు.

# తెలుగు గంగ కాలువకు నీటి నిలుపుదల.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 22:
తెలుగు గంగ ప్రధాన కాల్వకు నీటి విడుదల శుక్రవారం సాయంత్రం నిలుపుదల చేశారు. దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం చెరువులకు కూడా నీటిని నింపుకునే స్థితిలో కూడా పరిస్థితులు లేవని రైతులు పేర్కొంటున్నారు. వారాబంది పథకంలో భాగంగా నీటిని విడుదల చేస్తున్న తెలుగు గంగా కాలువ కు ఉన్నటువంటి తుములు పరిమిత స్థాయిలో ఎత్తడం తో పాటు ప్రతిరోజు అధికారులు క్రింది ప్రాంతాలవారికి నీటిని పంపిణీ చేయాలని ఉద్దేశంతో తూములు మూసి వేయించడంతో అనేక ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పంట కాలువల ద్వారా చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదని వాపోతున్నారు. తెలుగు గంగా కాల్వకు మరో వారం పాటు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.

# నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీగా శివ కుమార్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 22:
కమిషనర్ సురేష్ కుమార్ క్లారిఫికేషన్ తో నంద్యాల జిల్లా విద్యాధికారి సుధాకర్ రెడ్డి నూతన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. క్రీడల నందు నంద్యాల జిల్లాను నూతన ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాతస్తాయి లో నిలుపడానికి కృషి చేస్తాము. విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా క్రీడాకారుల అభివృద్ధికోసం అని వెళ్ళాల కృషి చేస్తాము అని అన్నారు. శివ కుమార్ కుస్తీ, చెస్, క్రికెట్ పొట్టిల నందు వందలాది విద్యార్థులను రాష్ట్ర స్తాయి పోటీల్లలో పాల్గొనే విధంగా తయారు చేశారు.అదేవిదంగా జాతీయ స్థాయి లో చెస్, క్రికెట్, కుస్తీ మరియు అథ్లెటిక్స్ లో క్రీడాకారులను తయారు చేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పి.ఈ.టి.ఎస్.ఏ.పి.ఈ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ మరియు రవికుమార్ మరియు కోశాధికారి సోమన్న హెడమాస్టర్ రాఘవయ్య స్టేట్ కేలో ఇండియా సెక్రెటరీ విశ్వనాథ్ , నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సుబ్బన్న రిటైర్డ్ జాయింట్ కమిషనర్ నాదస్వరం నరసింహ ,పీ.డీ రత్నం కుమార్ గారు, రవికుమార్ గారు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# జిపిఎస్ వద్దు ఓ పి ఎస్ ముద్దు.

## -ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మాధవస్వామి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 22 :
సిపిఎస్ విధానం కంటే జిపిఎస్ విధానం అత్యంత ప్రమాదకరమైనదని వెంటనే జిపిఎస్ విధానాన్ని విరమించుకొని సిపిఎస్ విధానానికి రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు %ద% ఫ్యాప్టో చైర్మన్ బి. మాధవ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానంలో ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తో పాటు ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ ఉండేదని ఇప్పుడు ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ లేకుండా ఉపాధ్యాయుల ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ మాత్రమే ఉంటుందని తెలిపారు. అంతేగాక సిపిఎస్ లో ఉద్యోగికి ఉపాధ్యాయునికి 60 శాతం రిటైర్డ్ అయిన తర్వాత క్యాష్ రూపంలో వచ్చేదని జిపిఎస్ లో ఒక్క రూపాయి కూడా చేతికి ఇవ్వకుండా ప్రభుత్వం తీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయునికి 50% పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించడం పట్ల నంద్యాల జిల్లా ఏపీటీఎఫ్ మరియు ఫ్యాప్టో పక్షాన తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ జిపిఎస్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 50% పెన్షన్ కూడా గ్యారెంటీ లేని పెన్షన్ అని కాబట్టి దాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించే ప్రసక్తి లేదని తెలిపారు.జిపిఎస్ విధానాన్ని తీసుకురావడం పట్ల ఏపీటీఎఫ్ %ద% ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లిఅన్ని తాలూకా కేంద్రాల్లో సెప్టెంబర్23వ తేదీ నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిస్తున్నాం. సెప్టెంబర్ 25వ తేదీ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం. నంద్యాల జిల్లా బేతంచర్ల మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. నిరసన కార్యక్రమంలో సిపిఎస్ వద్దు జిపిఎస్ అసలే వద్దు ఒపీఎస్ మాత్రమే కావాలి, మోసపూరిత జిపిఎస్ మాకు వద్దే వద్దు సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ ఇవ్వాలి. ఉయి వాంట్ ఓ పి ఎస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం పుల్లయ్య ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు పోలియో నాయక్ పరమేశ్వరుడు మహబూబ్ బాషా, లక్ష్మణ్ నాయక్,లక్ష్మీకాంత్ నాయక్, శేష రామ్ నాయక్, ఉపేంద్ర, సుధాకర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రిలే నిరాహార దీక్షలో మిషన్ భగీరథ కార్మికులు

## -జిల్లా మిషన్ భగీరథ ఎస్సీ ఆఫీసు ముందు నిరాహార దీక్ష

సంగారెడ్డి) జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క మిషన్ భగీరథ కార్మికులకు మిషన్ భగీరథ కాంట్రాక్టులు మరియు ఎస్ సి అందరు కుమ్మకై కార్మికుల పొట్ట కుదుతున్నారని భగీరథ కార్మికులు మండిపడుతున్నారు.కార్మికులకు జీవో 60 వ ప్రకారం వేతనాలను కూడా ఇవ్వడం లేదు,కనీసం ఐడీ కార్డు కూడా లేనవటువంటి పరిస్థితి అని ఇఎస్ఐ మరియు పిఎఫ్ కూడా చేయడం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు న్యాయం చెయ్యని ఎడల పెద్ద ఎత్తున ఉద్రిక్తత చేస్తాం అన్నారు.బకాయి ఉన్న 5 నెలల వేతనాలు కూడా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా లోని మిషన్ భగీరథ కార్మికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న

# మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 22:
మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నంద్యాలలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మరియు ఆమె సోదరుడు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరుకున్నది. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద అక్కా తమ్ముడు దీక్ష చేపట్టారు. చంద్రబాబు బయటకు వచ్చే వచ్చే వరకూ.... దీక్ష విరమించేది లేదని అఖిల ప్రియ స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే చంద్రబాబును అరెస్టు చేశారని అఖిల ప్రియ ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ చేస్తున్న ఆమన నిరాహారదీక్షకు టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఆయన సతీమణి కోట్ల సుజాతమ్మ మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి టిడిపి నాయకులు సీనియర్ న్యాయవాది తులసిరెడ్డి మాజీ కౌన్సిలర్ చింతపల్లి సుబ్బరాయుడు తదితరులు దీక్షా శిబిరానికి చేరుకొని చేస్తున్న ఆమె నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు.
నంద్యాలలో ఆమరణ దీక్ష చేస్తున్న మాజీ మంత్రి




భూమా అఖిలప్రియ, జగత్ విఖ్యాత్ రెడ్డికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమరణ నిరాహార దీక్షకు దిగి 30 గంటలు అయిందని, షుగర్ లెవెల్స్ బాగా తగ్గాయని వైద్యులు తెలిపారు. దీక్ష ఇలాగే కొనసాగిస్తే ఆరోగ్యానికి ఇబ్బంది కలుగుతుందని వైద్యులు చెప్పారు.



# చిన్నపాటి వర్షానికి ఉప్పొంగిన పాలేరు వాగు.

### -రాకపోకలు అంతరాయం

### -ఇబ్బందులు పడుతున్న ప్రజలు, భక్తులు

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 22:
మహానంది మండలం బోయలకుంట్ల –మహానంది దేవస్థానానికి వెళ్లే రహదారిలోని పాలేరు వాగు గురువారం రాత్రి కురిసిన వర్షానికి నిండుకుండలా ప్రవహిస్తుంది.దీంతో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు, ఈ దారిలో మహానందికి వెళ్లే భక్తులు ప్రయాణంలో అక్కడే ఉండిపోవాల్సి వస్తుంది.పాలేరు వాగు వరద ప్రవాహంతో గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు.వాగు వంతెనపై నుంచి వరద ప్రవహించడంతో రాకపోకలు నిలిచాయి. ఈ దారిన రాకపోకలు సాగించే భక్తులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఈ పాలేరు వాగు కి మరమ్మత్తులు చేయకపోవడం వల్ల చిన్నపాటి వర్షాలు కురిసిన నీటి ప్రవాహం వృద్ధిక్తంగా ప్రవహిస్తుందని, అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ కేసులో సిబిఐ కస్టడీ కి చంద్రబాబు.

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 22:
ఏపీ నైపుణ్యాభివృద్ధి కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడ్ని రెండు రోజుల కస్టడీ, రిమాండ్‌కు అనుమతిస్తూ.. విజయవాడ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెండు రోజుల పాటు ఆయన్ని విచారించేందుకు సీఐడీకి అనుమతినిస్తూ.. ఏసీబీ కోర్టు న్యాయధికారి తీర్పునిచ్చారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య చంద్రబాబును ఉదయం తొమ్మిదిన్నర నుంచి సాయంత్రం 5 వరకు విచారించాలని సూచించింది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో నమోదు చేసిన కేసులో.. తెలుగుదేశం అధినేత చంద్రబాబును రెండు రోజులపాటు సీఐడీ కస్టడీలో విచారించేందుకు అనుమతినిస్తూ.. ఏసీబీ కోర్టు న్యాయధికారి బి.సత్యవెంకట హిమబిందు తీర్పు వెలువరించారు. 5 రోజుల పాటు చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలని కోరుతూ.. సీఐడీ ఇటీవల కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్?పై చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాదులు, సీఐడీ తరుపు న్యాయవాదులు సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. సీఐడీ కస్టడీకి ఇవ్వాల్సిన అవసరం లేదని చంద్రబాబు తరుఫు న్యాయవాదులు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయధికారి తీర్పును వాయిదా వేసి.. ఈ మధ్యాహ్నం రెండున్నర తర్వాత తీర్పును ప్రకటించారు. చంద్రబాబును రెండు రోజుల కస్టడీకి అనుమతిస్తూ.. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎలాంటి ఇబ్బందులూ లేని విధంగా విచారణ చేపట్టాలని అయితే, చంద్రబాబు నాయుడ్ని రాజమహేంద్రవరం కారాగారంలో విచారిస్తారా..?, లేదా సీఐడీ కార్యాలయంలో విచారిస్తారా..?, లేక బయట మరేదైనా ప్రదేశంలో విచారిస్తారా..? అనే వివరాలను తెలియజేయాలని.. సీఐడీ తరఫున వాదనలు వినిపించిన అదనపు ఏజీ పొన్నవోలు సుధాకరరెడ్డి, ప్రత్యేక పీపీ వివేకానందను అడిగారు. బయట విచారిస్తే ఎన్ ఎస్ జి భద్రత తప్పనిసరిగా ఉంచాలని చంద్రబాబు తరఫు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. ఐదు నిమిషాల్లో ఈ విషయంపై తేల్చాలని జడ్జి పేర్కొనడంతో.. రాజమహేంద్రవరం కారాగారమే అన్ని విధాలా సురక్షితమైదని.. సీఐడీ తరఫు న్యాయవాదులు తెలిపారు. దీనికి సమ్మతించిన న్యాయాధికారి.. ఉదయం తొమ్మిదిన్నర నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు అనుమతించారు.
అనంతరం విచారణ సమయంలో ప్రతి గంటకు.. 5 నిమిషాల పాటు విరామంతో పాటు.. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు భోజన విరామం ఇవ్వాలని స్పష్టం చేశారు. చంద్రబాబు తరఫు న్యాయవాది ఎదుట విచారణ జరపాలని పేర్కొన్న న్యాయాధికారి.. విచారణలో ఎవరు పాల్గొనేదీ పేర్లు ఇవ్వాలని కోరారు. దాంతో 8 మంది పేర్లతో కూడిన జాబితాను చంద్రబాబు తరఫు న్యాయవాదులు అందజేశారు. దర్యాప్తు అధికారుల్లో ఎవరు విచారణకు హాజరయ్యేదీ వివరాలు తెలియజేయాలని కోరగా.. 12 మంది పేర్లతో కూడిన జాబితాను అందజేశారు.
ఈ నేపథ్యంలో విచారణ అధికారి ఒక్కరికే వీడియో చిత్రీకరణకు న్యాయాధికారి అనుమతించారు. విచారణ సమయంలో తీసిన వీడియో దృశ్యాలు, ఫోటోలు సీల్డు కవరులో మాత్రమే సమర్పించాలని.. వేటినీ బహిరంగపరచరాదని స్పష్టం చేశారు. విచారణ అంశాలు బయటకు వెల్లడించరాదని ఆదేశించారు. వయసు రీత్యా విచారణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విచారణ సమయంలో శారీర, మానసిక ఒత్తిడికి గురిచేయరాదని, విచారణ ముందు, తర్వాత, వైద్యపరీక్షలు నిర్వహించాలని.. ఇందుకు వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ నెల 24తో రిమాండ్ ముగియనున్నందున.. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు విచారణ ముగిసిన తర్వాత.. వీడియో కాన్ఫరెన్స్ విధానంలో న్యాయాధికారి ఎదుట హాజరుపర్చాలన్నారు. చంద్రబాబు కస్టడీ విచారణ అంశాలను కోర్టు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని.. న్యాయాధికారి హిమబిందు స్పష్టం చేశారు.
చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తమ నిర్ణయాన్ని మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు వెల్లడిస్తుందనే సమాచారంతో ఏసీబీ కోర్టు జడ్జి.. ఉదయం పదిన్నరకు ప్రకటిస్తానని పేర్కొన్న కస్టడీ పిటిషన్‌పై నిర్ణయాన్ని.. మధ్యాహ్నానికి వాయిదా వేశారు. అంతకుముందు.. చంద్రబాబు జ్యుడీషియల్ కస్టడీని మరో రెండు రోజులు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబును వీడియో లింకేజి ద్వారా ఏసీబీ కోర్టు న్యాయమూర్తి విచారించారు.
చంద్రబాబు.. తన బాధ, ఆవేదనను న్యాయమూర్తికి తెలిపారు. జైలులో ఉంచి తనను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని వివరించారు. తన హక్కులను రక్షించాలని... న్యాయాన్ని కాపాడాలని కోరారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితం తనదని.. నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తప్పు ఉంటే విచారణ చేసి అరెస్టు చేయాల్సిందని చెప్పారు. తాను చేసిన అభివృద్ధి తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తోందని.. అన్యాయంగా అరెస్టు చేశారని... న్యాయమూర్తికి చెప్పారు. ఇది తన బాధ, ఆవేదన, ఆక్రందన అన్న చంద్రబాబు... తనకు పెద్ద పనిష్మెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. తనపై ఉన్నవి ఆరోపణలు మాత్రమేనని.. అవి నిర్ధారణ కాలేదని చంద్రబాబు తెలిపారు. చట్టం ముందు అంతా సమానమేనని, చట్టాన్ని తాను గౌరవిస్తానన్నారు. న్యాయం గెలవాలని న్యాయమూర్తితో అన్నారు.
అనంతరం చంద్రబాబుతో మాట్లాడిన న్యాయమూర్తి... పోలీసు కస్టడీలో లేరని... జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నందున... దీన్ని శిక్షగా భావించొద్దని అన్నారు. మీపై వచ్చినవి ఆరోపణలు మాత్రమే.., నేరనిరూపణ కాలేదని... చట్టం, నిబంధనల ప్రకారమే రిమాండ్ విధించామని తెలిపారు. జైలులో సౌకర్యాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రశ్నించారు. సౌకర్యాలు అవసరమైతే దానికి అనుగుణంగా ఆదేశిస్తామన్నారు. ఈ నెల 24 వరకు జ్యుడీషియల్ కస్టడీలోనే ఉంటారని తెలిపారు. సీఐడీ మిమ్మల్ని కస్టడీకి ఇవ్వాలని అడుగుతోందని... మీ తరఫు న్యాయవాదులు కస్టడీ అవసరం లేదని వాదించారని... చట్టం ముందు అంతా సమానమేనని న్యాయమూర్తి చంద్రబాబుతో చెప్పారు

## జేసి వ్యాఖ్యల పై

# తహాశీల్దార్లు కినుక..!

**-నంద్యాలలో జిల్లా తహాశీల్దార్ల సమావేశం -ఉద్యమ కార్యాచరణకు ప్రణాళిక**

**-సహాయ నిరాకరణ వైపు అడుగులు -కలెక్టర్ ను కలిసే యోచన**



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 22:
నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గా రాహుల్ కుమార్ రెడ్డి సుమారు నెల క్రితం బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో జాయింట్ కలెక్టరు, తహాశీల్దార్లకు మధ్య దూరం పెరుగు తుంది. జాయింట్ కలెక్టర్ సమావేశాల్లో తహాశీల్దార్లపై చేస్తున్న వ్యాఖ్యలకు చిన్నబుచ్చు కుంటున్నారు. అభ్యంతరకర వ్యాఖ్యలపై ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే కలెక్టర్ ను కలిసే యోచన చేస్తున్నారు. గురువారం సాయంత్రం నంద్యాల జిల్లా కేంద్రంలో తహాశీల్దార్లు రెవెన్యూ భవన్ (నిశాంతి భవన్)లో గురువారం సాయంత్రం ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. సమావేశంలో పలు అంశాలపై చర్చకు వచ్చాయి. ప్రధానంగా తహాశీల్దార్ల పట్ల జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరం అంటూ సమావేశంలో తహాశీల్దార్లు ఒక నిర్ణయానికి వచ్చారు. జాయింట్ కలెక్టర్ కు సహాయ నిరాకరణతో తమ నిరసనను తెలియజేసే వైపు అడుగులు పడు తున్నాయి. కలెక్టర్ ను కలసి వినతిపత్రం అందజేసిన తర్వాత ఉద్యమ కార్యాచరణలో భాగంగా మరోసారి సమావేశం కావాలని తహాశీల్దారు నిర్ణయించారు.
వివరాల్లోకి వెళ్లితే... నంద్యాల జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలో తహాశీల్దార్ల పట్ల వ్యవహరిస్తున్న బాషపై తీవ్ర అభ్యంతరానికి తహాశీల్దార్లు వచ్చారు. ప్రతిరోజు 3 నుంచి 4 సమావే శాలతో తహాశీల్దార్లు తమ విధులకు న్యాయం చేయలేక పోతున్నామన్న భావ నకు వచ్చారు. ఆయా తహాశీల్దార్ కార్యాలయాల్లో దస్త్రాలు పేరుకొని పోవడంతో లబ్దిదారుల నుంచి ఒత్తిళ్ళు పెరగడం ఒక వైపు కాగా, మరో వైపు తహాశీల్దార్లతో జాయింట్ కలెక్టర్ సమావేశాలలో చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వ్యాఖ్యలపై సర్దుకొని పోతామని సమావేశాల్లో జాయింట్ కలెక్టర్ వ్యాఖ్యానించడాన్ని తహాశీల్దార్లు చిన్నబుచ్చుకుంటు న్నారు. ప్రధానంగా మూడు నెలల నుంచి విధుల పట్ల తీవ్ర ఒత్తిడిని అధికమిస్తూ పని చేస్తున్నా జాయింట్ కలెక్టర్ వ్యాఖ్యానించడాన్ని తహాశీల్దార్లు జీర్ణించు కోలేక పోతున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలలో జాప్యంతో తహాశీల్దార్లు అప్పులు చేయాల్సి రావడం సమావేశంలో చర్చకు వచ్చింది. ముఖ్యంగా కార్యాలయాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడే మీ సేవ నిధులతోపాటు వాహనాల అలవెన్స్ లు మరియు సర్వే నిధులు విడుదల కాకపోవడం తదితర 20 అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చింది. జిల్లాలోని 29 మంది తహాశీల్దార్లకు గాను ఐదుగురు తహాశీల్దార్లు మినహా మిగిలిన 24 మంది తహాశీల్దార్లు సమావేశానికి హాజరయ్యారు. జిల్లాలోని అవుకు, ఉయ్యాలవాడ, వెలుగోడు, బండి ఆత్మకూరు శ్రీశైలం తహాశీల్దార్లు సమావేశానికి హాజరు కాలేదు సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై ఒక వినతి పత్రాన్ని రూపొందించి కలెక్టర్ ను కలసి విన్నవించాలని నిర్ణయించారు. కొద్దిరోజులు గడువు ఇచ్చిన తర్వాత ఉద్యమ కార్యా చరణకు మరోసారి సమావేశం కావాలని తీర్మాణించారు. అందులో భాగంగానే సహాయ నిరాకరణ తో నిరసనను వ్యక్తం చేసే ఆలోచనకు తహాశీల్దార్లు వచ్చారు.

